25న ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల విడుదల

ప్రజాశక్తి- తిరుమల

మే, జూన్ నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. టీటీడీ అధికారిక వెబ్సైట్ https://tirupatibalaji.ap.gov.inలో మాత్రమే భక్తులు దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని, నకిలీ వెబ్సైట్లను నమ్మి మోసపోవద్దని కోరడమైనది. భక్తులు దర్శన టికెట్ల కోసం టీటీడీ అధికారిక మొబైల్ యాప్ ను కూడా వినియోగించవచ్చు.

కార్మికులను బెదిరించడం మానుకోవాలి

ఆందోళన చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: సులభ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఇస్కాన్ గ్రౌండ్లో శాంతియుత ఆందోళన చేపట్టారు. కార్మికుల ఆందోళనకు సిఐటియు, ఏఐటీయూసీ నేతలు మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా కార్మికసంఘం నేతలు మాట్లాడుతూ సులభ కార్మికులను టిటిడి ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌లో కలపాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుండా కార్మికులను తొలగిస్తామని టీటీడీ బెదిరింపు ధోరణి మానుకోవాలని కోరారు. సిఐటియు నేతలు టి.సుబ్రమణ్యం, జి.బాలసుబ్రమణ్యం, ఆర్.లక్ష్మి, పి.బుజ్జి, కే.వేణుగోపాల్, పార్థసారధిరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు రాధాకష్ణ, ఎండి రవి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

సులభ కార్మికుల ఆందోళనకు టిడిపి మద్దతు

సులభ కార్మికులు చేపట్టిన ఆందోళనకు టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ సోమవారం మద్దతు తెలిపారు. సమ్మె విషయం తెలుసుకుని అక్కడికి చేరుకుని కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదేవదేవుని సేవకులుగా ఉన్న పారిశుధ్య కార్మికులు నేడు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చే ముందు వీళ్ళందరికీ కూడా టైంస్కేల్ చేస్తామని మాట ఇచ్చి నేటికీ పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. అనంతరం తిరుపతి జేఈవో సదాభార్గవితో మాట్లాడటం జరిగిందన్నారు. మునిశేఖర్ రాయల్, కార్పొరేటర్ ఆర్సి.మునికృష్ణ, సింధుజ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి: జనసేన

తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న సులభ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని జనసేన పార్టీ తరుపున టీటీడీ అధికారులను, ప్రభుత్వాన్ని ఉమ్మడి చిత్తురు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, కిరణ్ రాయల్ డిమాండ్ చేశారు. వీరి సమస్య పరిష్కారం అయ్యే వరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని అవసరం అయితే పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకెళ్తామని తెలిపారు. నగరాధ్యక్షులు రాజరెడ్డి, చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు, నగర ఉపాధ్యక్షులు పార్థు, జిల్లాకార్యదర్శి బాటసారి నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో

ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో టీటీడీ

తిరుపతిలో టీటీడీ భక్తుల కోసం సేవలందిస్తున్న వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అత్యవసర సర్వీసుల కిందకు వస్తాయి. కాబట్టి వీరు ఆందోళనకు దిగడానికి ముందుగానే యాజమాన్యానికి తెలియజేయాలి. అలా కాకుండా భక్తులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. కాబట్టి 24 గంటల్లోగా వీరు తమ విధుల్లో చేరకపోతే యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. అంతే కాకుండా ఈవిషయమై టీటీడీ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

విధులు బహిష్కరించి ఆందోళన

కార్మికుల సమ్మెతో భక్తులకు ఇబ్బందులు

ప్రజాశక్తి- తిరుమల

టీటీడీ సులభ కార్మికులు తమ డిమాండ్లు నెరవేర్చలాంటూ సోమవారం విధులు బహిష్కరించారు. ఆదివారం కూడా కార్మికులు తిరుపతిలో ఆందోళనకు దిగారు. తిరుమల కొండపై విధులకు గైర్హాజరయ్యారు. అయితే శ్రీవారి భక్తులకు ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు అవుట్ సోర్సింగ్ సిబ్బందితో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. కాగా సులభ కార్మికులు సమ్మె కొనసాగిస్తే.. ఎస్మా చట్టాని ప్రయోగించే యోచనలో టీటీడీ అధికారులు ఉన్నట్లు సమాచారం. నిన్న అలిపిరి పోలీస్ స్టేషన్ ఎదురుగా శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ దగ్గర తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న సులభ కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. గత20 ఏళ్లకుపైగా టీటీడీలో కాంట్రాక్టు పద్ధతిలో చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నామని టీటీడీ అధికారులు జీతాలు పెంచకపోగా ఉన్న జీతాలను తగ్గిస్తున్నారన్న సమాచారంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 2 వేల మంది కార్మికులు అధికారులకు నోటీసులు ఇవ్వకుండానే సమ్మెకు దిగారు. తమను కాంట్రాక్టు పద్ధతిలో కాకుండా టీటీడీలో విలీనం చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని కార్మికులు హెచ్చరించారు.

బిజెపి చెర నుంచి దేశాన్ని కాపాడండి

ప్రచార భేరి బహిరంగ సభలో వామపక్ష నాయకులు

గూడూరులో ప్రచారభేరి కార్యక్రమం

ప్రజాశక్తి - గూడూరుటౌన్: దేశాన్ని బిజెపి చెర నుంచి రక్షించండి.. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్న మోదీ ప్రభుత్వంను గద్దె దించాలని ప్రచారభేరి బహిరంగ సభలో వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం గూడూరు పట్టణంలోని గడియార స్తంభం వద్ద ప్రచారభేరి సభలో సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. బహిరంగ సభాధ్యక్షులుగా జోగి శివకుమార్, శశికుమార్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామానాయుడు పాల్గొని మాట్లాడారు. దేశంలోని ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతివ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వం దుర్మార్గాలను నిలదీయాల్సి సమయం ఆసన్నమైందన్నారు. మోడి, అమిత్‌షాల నాయకత్వంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ కలిసి ప్రజల మధ్య మతకలహాలను రాజేస్తోందన్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలిన్నంటినీ ఆదానీ, అంబానీలకు దారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, నాయకులు బివి.రమణయ్య, ఎస్.ముత్యాలయ్య, పామంజి మణి, బి.గోపి, ఎంబెటి చంద్రయ్య, కుమార్, పుట్టా శంకరయ్య, కాలేష, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, సురేష్, ప్రజానాట్య మండలి సభ్యులు క్రాంతి, మస్తానయ్య, పెంచలయ్య, చైతన్య, గుర్రంరమణయ్య పాల్గొన్నారు.

వెంకటగిరి: ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అదాని, అంబానిలకే కేంద్ర ప్రభుత్వం అప్పగిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు తెలిపారు. సోమవారం వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో బిజెపిపార్టీ విధానాలకు వ్యతిరేకంగా ప్రచారభేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద బిజెపి రాబోవు ఎన్నికల్లో గద్దెదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మతం పేరుతో రాజకీయం చేస్తున్న బిజెపిని ప్రతిఒక్కరు వ్యతిరేకించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అధికారపార్టీ, ప్రతిపక్షపార్టీలకు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే దమ్ము, ధైర్యం లేవన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం అధ్యక్షురాలు జయలక్ష్మీ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టినప్పటి నుంచి గ్యాస్‌ధరలు, నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలను దోచుకుంటున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి పల్లిపాటి బాలకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటగిరిలో సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

విజయవంతంగా గుండె మార్పిడి

అవయవదానంతో చిన్నారికి ఊపిరి

అర్ధరాత్రి వరకు శ్రమించిన వైద్యులు

గ్రీన్‌చానల్‌తో సహకరించిన పోలీసులు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: బ్రెయిన్‌డెత్ అయిన ఓ బాలుడి అవయవాలు దానం చేయడంతో.. సుదూర ప్రయాణంతరం.. గ్రీన్‌చానల్ ద్వారా పోలీసులు, ప్రజల సహకరించడంతో.. అర్ధరాత్రి వరకు వైద్యుల శ్రమించి.. ఓ చిన్నారికి గుండెమార్పిడి చేసి ప్రాణం పోశారు. అటు దాత కుటుంబాన్ని, వైద్యుల శ్రమను పలువురు ప్రశంసించారు. శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు గుండె ప్రయాణం పూర్తి వివరాలు... శ్రీకాకుళం జిల్లా సోంపేటకు చెందిన మల్లారెడ్డి మోహన్, గిరిజాకల్యాణి దంపతుల కుమారుడు కిరణ్ చంద్(15). పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తుండంగా అనారోగ్యానికి గురయ్యాడు. చివరి పరీక్ష పూర్తయిన వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని ఆసుపత్రుల్లో చూపించారు. మెదడు నరాలు ఉబ్బాయని వైద్యులు చెప్పడంతో ఆసుపత్రిలో ఉంచి చికిత్స అందించారు. మెదడులోని నరాలు చిట్లడంతో కిరణ్‌చంద్ అపస్మారకస్థితిలో వెళ్లిపోయాడు. కిరణ్‌కు డైలేటెడ్ కార్డియోమయోపతి అనే వ్యాధి ద్వారా బ్రెయిన్‌డెత్ కావడంతో బతకడం కష్టం అని వైద్యులు తెలిపారు. కానీ అంతటి దుఖంలో కూడా ఆ దంపతులు తమ బిడ్డ అవయవాలు దానం చేసేందుకు వైద్యుల సలహాతో ముందుకొచ్చారు. దీంతో ఆదివారం మధ్యాహ్నం అవయవదానం ఆపరేషన్ ప్రారంభించారు. కిరణ్ గుండెను తిరుపతి శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదాలయంలో చికిత్స పొందుతున్న ఐదున్నారేళ్ల బాలికకు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. శ్రీకాకుళం నుంచి విశాఖపట్టణానికి 115 కిలోమీటర్ల దూరం రోడ్డుమార్గాన 90నిమిషాల్లో గుండెను చేర్చారు. విశాఖ విమానశ్రయం నుంచి తిరుపతి విమానశ్రయానికి 95నిమిషాల్లో చేరుకుంది. తిరుపతి విమానశ్రయం నుంచి అలిపిరి వద్దనున్న శ్రీపద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రుకి రోడ్డు మార్గాన కేవలం 24 నిమిషాల్లో గుండెను తీసుకొచ్చారు. సరిగ్గా సాయంత్రం 6.46 నిమిషాలకు ఆసుపత్రి వద్దకు చేరుకున్న గుండె, అప్పటికే ఆపరేషన్ థియేటర్లో ఆపరేషన్‌కు సిద్ధంగా ఉన్న గుండె శస్త్రచికిత్స నిపుణులకు అందజేశారు. ఆ ఆసుపత్రి డైరెక్టరు, ప్రముఖ గుండె శస్త్రచికిత్స వైద్యనిపుణులు డాక్టరు శ్రీనాథ్‌రెడ్డి వైద్య బృందం సుమారు 4గంటలకు పైగా శ్రమించి, అర్ధరాత్రికి గుండె ఆపరేషన్‌ను విజయవంతంగా ముగించారు. సుమారు 900కిలోమీటర్ల సుదూరం నుంచి కేవలం 3గంటల 25 నిమిషాల్లో గుండెను తిరుపతికి చేర్చడానికి శ్రీకాకుళం, విశాఖ, తిరుపతి పోలీసులు గ్రీన్‌చానల్ ద్వారా చేసిన ఏర్పాట్లు పలువురి ప్రశంసలు అందుకున్నాయి. తమ బిడ్డ చనిపోయిన మరో బిడ్డకు ప్రాణం పోశాడని మృతుడు కిరణ్ తల్లిదండ్రులు అశ్రయ నయనాలతో ప్రకటించారు.

తిరుపతిలో మూడో గుండె మార్పిడి

తిరుపతి శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదాలయంలో ఆదివారం రాత్రి జరిగిన గుండె మార్పిడితో మూడు గుండె మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ఏడాది జనవరి 20వ తేదిన తొలి గుండె మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ఫిబ్రవరి 27వ తేది రెండో గుండెమార్పిడిని, ఏప్రిల్ 23వతేది మూడో గుండెమార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. 2021 సెప్టెంబరులో ప్రారంబించిన శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలంలో కేవలం ఏడాదిన్నార కాలంలోనే 1,350 గుండె సంబంధిత శస్త్రచికిత్సలను పూర్తిచేశారు. అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు టీటీడి సహాకారంతో నిరుపేదలకు లక్షలాది రూపాయలు వ్యయం అయ్యే గుండె మార్పిడిని ఉచితంగా అందజేస్తున్నారు.

గ్రామస్వరాజ్య స్థాపనకు కృషి చేయండి

- పంచాయతీరాజ్ దినోత్సవ సభలో కలెక్టర్ పిలుపు

- ఉత్తమ సేవలందించిన సర్పంచులకు సత్కారం

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం)

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ గ్రామపంచాయతీలలో గ్రామాల అభివద్ధికి విశేష సేవలు అందించిన సర్పంచులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పంచాయతీల అభివృద్ధికి తమ వంతు కషిచేసి అభివద్ధికి సేవలందించిన వారిని అభినందించారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం కావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందితేనే సాధ్యమన్నారు. అదేవిధంగా ప్రతి సర్పంచ్ తమ గ్రామ పంచాయతీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా సేవలు అందించాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఉత్తమ సేవలందించిన నలుగురు సర్పంచులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.

సన్మానమందుకున్న వారిలో...

పేదరికం లేని మెరుగైన జీవనోపాధుల క్యాటగిరిలో వెంకటగిరి మండలంలో జంగాలపల్లి గ్రామ సర్పంచ్ ప్రమీల, పరిశుభ్రమైన హరిత గ్రామపంచాయతీగా తడ మండలం, తడ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆర్ముగంను, స్వయం సమద్ధిలో మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామపంచాయతీగా నాయుడుపేట మండలం కూడేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పులి శాంతమ్మను, సుపరిపాలన కలిగిన గ్రామపంచాయతీ వాకాడు మండలం నిడుకుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లారపు నాగరాజులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి ప్రశంస

భువనేశ్వరి ట్రేడ్‌ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన భువనేశ్వరి ట్రేడ్‌ఫెయిర్ ఫారిన్ సిటీ ఎగ్జిబిషన్‌ను ఎంఎల్‌ఏ భూమన కరుణాకర్‌రెడ్డి సోమవారం ఘనంగా ప్రారంభించారు. స్థానిక డిబిఆర్ రోడ్డులోని యాలమూరి పార్క్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ ఎగ్జిబిషన్ అధినేత బి.శ్రీనివాస్‌తో కలిసి ఎంఎల్‌ఏ విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏడాది సరికొత్త ఆకృతులతో, ప్రపంచంలోని వింతలు, అద్భుతాల నిర్మాణాలతో శ్రీనివాస్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి, తిరుపతి, పరిసరాల ప్రాంతాల ప్రజలకు సరికొత్త అనుభూతిని అందిస్తున్నాడని అన్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో ఎగ్జిబిషన్ ద్వారా అనేక పర్యాటక, ప్రకృతికి నిలయమైన ప్రదేశాలను సందర్శించే అనుభూతిని కల్పిస్తూ, తిరుపతి వాసులను ఉత్తేజపరుస్తున్నారని తెలిపారు. ఇప్పుడు తిరుపతిలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో ప్రపంచంలోని అద్భుత కట్టడాల నమూనాలను, ఇంకా మరెన్నో అత్యద్భుత ఎమ్యూజ్‌మెంట్ రైట్స్, 100కుపైగా స్టాల్స్‌తో ఏర్పాటు చేశారని, పిల్లలకు, పెద్దలకు, మహిళలను అకట్టుకునేలా గృహోపకరణలు, వస్త్రాలు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఆటసామాగ్రిలు ఇక్కడ లభ్యమవుతాయన్నారు. వీటిని తిరుపతి, పరిసరాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేయరు డాక్టరు శిరీషా, డిప్యూటీ మేయరు ముద్రనారాయణ, దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, కేతం జయచంద్రారెడ్డి, రామారావు, ఎస్‌కె.బాబు, పాలగిరి ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కార్మికురాలని విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు



ప్రజాశక్తి–క్యాంపస్: వ్యవసాయ కళాశాలలో తొలగించిన కార్మికురాలని విధుల్లోకి తీసుకోవాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సిఐటియు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ కనీసం వేతనం ఇవ్వడం లేదన్నారు. ఒకరోజు వేతనం రూ.340లు ఇస్తున్నారు.. కానీ లేబర్ యాక్ట్ ప్రకారం రూ.750లు ఇయ్యాలని చట్టం చెబుతున్నప్పటికీ వాటిని అమలు చేయడం లేదు, అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, చెప్తున్నప్పటికీ అది ఎక్కడ అమలు చేయడం లేదు, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, రూ.5లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, ఈఎస్ఐ పిఎఫ్, ఐడెంటికార్డులు ఇవ్వాలని కోరారు. తొలగించిన కార్మికురాలని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జయచంద్ర, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గండికోట నాగ వెంకటేష్, వ్యవసాయ కాంట్రాక్ట్ కార్మికులు యూనియన్ అధ్యక్షురాలు వరలక్ష్మి, కార్యదర్శి రాకేష్, ఉపాధ్యక్షులు సుబ్బు, సుభాషిని, గీత, గుణ, రాధ పాల్గొన్నారు.

30 లోపు మాస్టర్ ప్లాన్ రోడ్డు పూర్తిచేయాలి

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: ఈనెల 30వతేదీ లోపు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ గుడి మాస్టర్‌ప్లాన్ రోడ్డు పనులను శరవేగంగా పూర్తిచేసి అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆదేశించారు. తాతయ్య గుంట మాస్టర్ ప్లాన్ రోడ్డును గాంధీ విగ్రహం కూడలి నుండి తుడా ఆఫీస్ వరకు తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, ఉపమేయర్ ముద్ర నారాయణ, అధికారులతో కలిసి సోమవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ తిరుపతి గంగజాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా గంగమ్మ గుడి మాస్టర్‌ప్లాన్ రోడ్డును వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో శరవేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. మేయర్, కమిషనర్ మాట్లాడుతూ తాతయ్యగుంట మాస్టర్ ప్లాన్ రోడ్డును ప్రజలకి ఇబ్బంది కలుగకుండా నాణ్యతతో శరవేగంతో అభివద్ధి పనులు పూర్తిచేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. మాస్టర్‌ప్లాన్లు రోడ్లను పరిశీలించే వారిలో మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డివిజన్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, డీఈ దేవిక, అధికారులు పాల్గొన్నారు.

శ్రీనివాసంలోకి సబ్‌వేను విస్తరించండి: ఎమ్మెల్యే

తిరుపతిలోని శ్రీనివాస నిలయం, మాధవ నిలయంలోకి ఆర్టీసీ బస్టాండ్ వైపు నుంచి వెలుతున్న సబ్‌వేని మరింత పొడిగించి శ్రీనివాసంలోకి తీసుకెళ్లేలా చూడాలని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకరరెడ్డి టిటిడి జేఇఓ వీరబ్రహ్మం, టిటిడి చీఫ్ ఇంజనీర్ నాగేశ్వర రావును కోరారు. తిరుపతి శ్రీనివాసం, మాధవనివాసం పరిసరాలను సోమవారం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, టిటిడి జేఇఓ వీరబ్రహ్మం, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణలు పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కపిలతీర్థం నుంచి బస్టాండ్ వైపుగా శ్రీనివాససేతుపై వస్తున్న వాహనాలు శ్రీనివాసం ముందర క్రిందనున్న రోడ్డుపైకి దిగడం వలన అక్కడున్న ప్రయాణికులకు, శ్రీనివాసంకు వచ్చే భక్తులకు ప్రమాధాలు జరిగే అవకాశం ఉన్నందున, ప్రస్తుతం శ్రీనివాసంలోకి వెళ్లే గేటును మూసివేసి దక్షిణం వైపు గేటును నిర్మించడం, అదేవిధంగా ఉత్తరం వైపు వున్న గేటును ఉపయోగించుకోవాలని టిటిడి అధికారులకు తెలపడం జరిగిందన్నారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి శ్రీనివాసంలోకి వచ్చే భక్తుల కోసం నిర్మించిన సబ్‌వేని ఆధునికరించి శ్రీనివాసం లోపలికి వెల్లేలా నిర్మించాలని కోరడంతో అధికారులు ఆమోదం తెలపడం జరిగిందని, త్వరలో పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అమరనాధరెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆఫ్కాన్ స్వామి పాల్గొన్నారు.

చెరకు బకాయిలను చెల్లిస్తామని కలెక్టర్ హామీ



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్నచెరకు రైతుసంఘాల నాయకులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: మయూర షుగర్స్ 2018 సంవత్సరంలో చెల్లించాల్సిన చెరకు బకాయిలను త్వరలో చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ వెంకట రమణరెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో చెరకు రైతు సంఘాల నాయకులు కలెక్టరుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఎం.గోపాల్ రెడ్డి ఏపీరైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.హేమలత మాట్లాడుతూ గత ఐదేళ్లుగా పోరాటం చేస్తుంటే యాజమాన్యం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించిందని ఈ సందర్భంగా వారి ఇంటి ముట్టడి చేసి 15రోజులు వంటావార్పు, నిద్ర చేసి పోరాడితే అప్పటి ఉమ్మడి జిల్లాకలెక్టర్ మయూర యాజమాన్యం ఆస్తులు వేలం వేసి ఇవ్వడానికి ప్రయత్నం చేశారని, ఇంతలో జిల్లా మార్పిడి సందర్భంగా తిరుపతి జిల్లా ఏర్పడింది ఇక్కడ కొత్తగా వచ్చిన కలెక్టర్ చొరవ తీసుకొని వేలం ద్వారా 16 కోట్లు రైతులకు చెల్లించారని తెలిపారు. అయితే ఇంకా 30 కోట్లు బకాయిలు చెల్లించడానికి కలెక్టర్ ఆఖరి నోటీస్ ఇవ్వడం జరిగిందని, మే నెల 5వ తేదీ తర్వాత వారి ఆస్తులు వేలం వేసి ముందుగా రైతులకు తర్వాత కూలీలకు చెల్లిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కలెక్టర్‌తో మాట్లాడారు. రైతులు భాస్కర్ నాయుడు, సురేష్, సాంబ శివరాజు, రేణుకమ్మ, రుక్మిణమ్మ, శంకర్‌రెడ్డి, మునెమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రాగన్‌బోట్‌కు ఏపి జట్టు ఎంపిక

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: డ్రాగన్ బోట్ ఇండియా, ట్రెడిషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పదోవ నేషనల్ డ్రాగన్ బోట్ అండ్ ట్రెడిషనల్ స్పోర్ట్స్ చాంఫియన్‌షిప్ 2022-23కు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ జట్టును సోమవారం ఎంపిక చేశారు. స్థానిక శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఎంపికలో సెలక్టు అయిన క్రీడాకారుల వివరాలను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు వై.ప్రవీణ్ వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.ఉమశ్రీ, బికె.లావణ్య, జి.లలిత, న్యూ జాహ్నవి, ఓ.లలిత, పి.దివ్యశృతి, బి.లహరి, బి.హేమ, ఎన్.హిందూ, బి.నాగలక్ష్మీ ప్రియా, కె.కావ్య, వి.నేత్రయు ఎంపికయ్యారన్నారు. వీరు ఈనెల 27వ తేదిన బీహార్‌లో జరిగే జాతీయ క్రీడల్లో పాల్గొంటారన్నారు. జాతీయ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులు చైనాలో జరగబోవు 19వ ఏషియన్ గేమ్స్‌లో పాల్గొంటారని తెలిపారు. మొట్టమొదటి డ్రాగన్ బోట్ బాలికలు టీమ్ తప్పకుండా పథకాలు సాధిస్తుందని సెట్విన్ సీఈవో మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

టీడీపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి

ప్రజాశక్తి-కేవీబీపురం: టీడీపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని.. రాబోయే ఎన్నికల్లో టీడీపీని ప్రతిఒక్కరూ ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే హేమలత ప్రజలను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని సిద్ధమనాయుడుకండ్రిగ పంచాయతీలోని కాశీవిశ్వనాథపురం గ్రామంలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హేమలత, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్ హాజరయ్యారు. మొదట గ్రామంలోని సీనియర్ నాయకుడు పాముకాటుకు గురైన నాగూరు కుటుంబాన్ని పలకరించి కుటుంబానికి ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నరసింహయాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివద్ధి జరగడం లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మునస్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు రామాంజులనాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి గోపిరెడ్డి, సత్యవేడు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, సర్పంచులు సురేష్ చౌదరి, దొరబాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాలెంపాడులో 'మన ఇల్లు-మన జనసేన'

ప్రజాశక్తి-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండలం పాలెంపాడు, వెనుంబాక గ్రామాల్లో 'మన ఇల్లు-మన జనసేన' కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. సుమారు 220 కుటుంబాలను సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన యువనేత సోమశేఖర్ నాయకత్వంలో కలిసి సమస్యలు తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు యల్లంపాటి రిషి, ప్రధాన కార్యదర్శి మణి, చరణ్ సాయి, శీను, జనసైనికులు పాల్గొన్నారు.

నేలపట్టులో 'నేచర్ క్యాంప్'

ప్రజాశక్తి -దొరవారిసత్రం: నేలపట్టు పక్షుల కేంద్రంలో సోమవారం శ్రీహరికోటకు చెందిన సెంట్రల్ హైస్కూల్లో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు సూళ్లూరుపేట డీఎఫ్‌వో సామెల్ ఆధ్వర్యంలో నేచర్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఈ నేచర్ క్యాంపులో పక్షుల కేంద్రం విశిష్టతపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ను వాడరాదని..దీపావళి సమయంలో టపాకాయలు పేల్చరాదని సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో రేంజర్ ఆఫీసర్ వరప్రసాద్, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పందన సమస్యలకు తక్షణ పరిష్కారం

ప్రజాశక్తి-గూడూరు: స్పందన సమస్యలకు తక్షణం పరిష్కారం చూపాలని తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి సూచించారు. గూడూరు పట్టణంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. వివిధ మండలాల నుండి తరలివచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అప్పటికప్పుడే సంబంధిత పోలీసు అధికారులతో చర్చించి పరిష్కరించారు. పలు సమస్యలపై విచారించి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, సీఐలు దశరథరామారావు, హజరత్‌బాబు, వెంకటేశ్వర్లు, హరికష్ణ, ఎస్ఐలు పవన్, బ్రహ్మనాయుడు, గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐఆర్ఎఫ్ రైల్వే కార్మికుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-రేణిగుంట: ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ భారతీయ రైల్వే కార్మికుల అభివద్ధికి ఎంతో కషి చేసిందని ఏఐఆర్ఎఫ్ సీఆర్ఎస్ బ్రాంచ్ మాజీ కార్యదర్శి ఆర్ఎం విజయ్ కుమార్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఏఐఆర్ ఎఫ్ వంద వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆర్ఎం విజయ్‌కుమార్ మాట్లాడుతూ యావత్ భారతదేశ రైల్వే కార్మికుల అభివద్ధికి (ఏఐఆర్ఎఫ్) సంస్థ ఎంతో కషి చేసిందన్నారు. ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ ఏడవ జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన కామ్రేడ్ శివగోపాల్ మిశ్రా నేతత్వంలో అనేక కార్యాచరణ కార్యక్రమాలు చేపట్టారని వివరించారు.

తిరుపతి టౌన్: ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ స్థాపించి సోమవారం 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని 100వ సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా తిరుపతి రైల్వే స్టేషన్ లో ఘనంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహించినట్లు ఆ సంఘం డివిజనల్ ప్రెసిడెంట్ సొల్యూషన్ రాజు తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని అనుబంధ యూనియన్ కార్యాలయాలలో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సమావేశం లో తిరుపతి జనరల్ బ్రాంచ్ కార్యదర్శి గా కే ఎస్ గౌస్ బాషా , దేవేంద్రనాథ్‌ని, బ్రాంచ్ కోశాధికారిగా గామనోహర్, ఉపాధ్యక్షులుగా నవనీత కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి రేణిగుంట: విద్యార్థులు విద్యార్థి దశ నుండే సాంఘిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర అన్నారు. సోమవారం కరకంబాడి సమీపంలోని శ్రీ రామ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో అనంతపురం జవహర్ లాల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆదేశానుసారం సేవా కార్యక్రమాల ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ చక్రీ శ్రీధర్ మాట్లాడుతూ ఏడు రోజుల శిబిరం వివరాలను విద్యార్థులకు తెలిపారు.

ఉత్తమ సేవలకు సత్కారం





ప్రజాశక్తి-ఓజిలి: పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు సర్పంచులకు ఉత్తమ పురస్కారాలను మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గుంటమడుగు రఘురాంరాజు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ సిరాజ్ ఆధ్వర్యంలో కొండవల్లిపాడు సర్పంచి కొండూరు ప్రభాకర్‌రాజు, కురుగొండ సర్పంచ్ తిరుమలశెట్టి శ్రీలక్ష్మీ , ఆర్మేమేనుపాడు సర్పంచి తిరుమలశెట్టి పోలయ్య, ఆత్తివరం సర్పంచ్ సాలి రమణయ్య, పెద్దపరియ సర్పంచ్ గోవిందు సుధా, పున్నేపల్లి సర్పంచ్ శేషమ్మ, రాచపాళెం సర్పంచి ముప్పాళ్ల శారద, ఓజిలి సర్పంచి అద్దూరు గోవిందయ్య, భట్లకనుపూరు సర్పంచి యనమల ఉమామహేశ్వరి ,కరబల్లవోలు సర్పంచి సురేష్ రెడ్డి లకు వివిధ సేవలకు సంబంధించి ప్రశంసా పత్రాలను అందజేశారు. వైసీపీ నాయకులు దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పాదర్తి హరినాథ్ రెడ్డి, అరవభూమి రాజారెడ్డి ,జేసీఎస్ మండల కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా, శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: అందరి సహకారంతోనే గ్రామాల అభివద్ధి సాధ్యమని శిరుగురాజుపాలెం సర్పంచ్ మురళీమోహన్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శిరుగురాజుపాలెం, రామకష్ణాపురం పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. సర్పంచులు మురళీమోహన్, విరితా దేవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హరిత, మునినరేష్‌కుమార్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ ప్రిస్కిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ పంచాయతీలుగా గుర్తింపు పొందిన 11 పంచాయతీలకు సంబంధించిన ప్రశంసాపత్రాలు అందించారు. సర్పంచులను, పంచాయతీ కార్యదర్శులను సత్కరించారు. డీటీ శ్రీనివాసులు, ఎంపీడీవో సురేష్ బాబు, ఎంపీటీసీలు, ఏపీవో ముని రాజా, ఏపీఎం దయానందం, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, జాతీయ సేవా పథకం యూనిట్ 3 దత్తత గ్రామమైన తనపల్లి లో కొనసాగుతున్న ఎన్. ఎస్. ఎస్. ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని సచివాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మురళి మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న విధంగానే స్థానిక స్వపరిపాలన సంస్థల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ పి నీరజ స్వచ్ఛమైన నీటిలభ్యత, మంచి ఆరోగ్య పద్ధతులను ప్రోత్సహించడం, స్వచ్ఛమైన వాతావరణాన్ని సృష్టించడంతో గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడమే ప్రాథమిక లక్ష్యం అన్నారు. మహిళల రాజకీయ రంగ ప్రవేశాన్ని ప్రోత్సహించే నిమిత్తమై రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తనపల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం చేశారు. కార్యక్రమంలో వీఆర్వో బాబ్జి, సర్పంచ్ సునీత సుబ్రహ్మణ్యం రెడ్డి, సర్పంచులు, స్వయం సహాయక బంద లీడర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్.అగ్రహారంలో పశువైద్యసేవలు

ప్రజాశక్తి-రేణిగుంట: ఆర్.అగ్రహారంలో రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పశువైద్యశిబిరం నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సునీత బృందం వైద్యసేవలు అందించారు. వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఏరియా వెటర్నరీ డాక్టర్ స్రవంతి, రాస్ కెవికె వెటర్నరీ డాక్టర్ అనూష, క్లస్టర్ లీడర్లు , ట్రస్టీ సుబ్బరత్నమ్మ, ట్రస్టు సిబ్బంది, గోపాలమిత్రలు శంకరయ్య, మునిశేఖర్, సల్మా, మునికృష్ణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పరిశోధన విద్యార్థిని మహేశ్వరికి వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. తెలుగు విభాగం ఆచార్య మూలే విజయలక్ష్మి మార్గదర్శకత్వంలో "అమెరికా తెలుగు కథానిక " అంశంపై (8 నుండి 14 సంకలనాలు) పరిశోధన గ్రంథాన్ని యూనివర్సిటీకి సమర్పించి నందుకు గాను అమెకు డాక్టరేట్ లభించిందని వర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ తెలిపారు. మహేశ్వరికి డాక్టరేట్ అవార్డు రావడంపై రీసెర్చ్ సూపర్వైజర్, విభాగం ఆచార్యులు, విద్యార్థినులు అమెకు అభినందనలు తెలిపారు.

ఎస్వీయూలో పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో 'అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం 2023' పైన అవగాహన కార్యక్రమం సంబంధించిన పోస్టర్‌ను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఛాంబర్‌లో ఆచార్య రాజారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఓఎండి హుస్సేన్‌లు సోమవారం ఆవిష్కరించారు. ఐక్యరాజ్య సమితి ప్రపంచవ్యాప్తం గా 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన సందర్భంగా శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ఏప్రిల్ 25 వ తేదీన "రోల్ అఫ్ మిల్లెట్స్ ఇన్ కాంటెంపరరీ లైఫ్ స్టైల్ హెల్త్ అండ్ ఎంపవర్మెంట్ అఫ్ విమెన్" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ ఆచార్య సావిత్రమ్మ వెల్లడించారు. కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినులు పాల్గొని చిరుధాన్యాల ప్రాముఖ్యత, ఆరోగ్యం, మహిళల సాధికార అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన, తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వక్షశాస్త్రం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరదుడి అభివృద్ధి కమిటీ నియామకం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి అనుబంధ ఆలయమైన ప్రసన్న వరదరాజుల స్వామి దేవాలయ నూతన అభివృద్ధి కమిటీని సోమవారం స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రకటించారు. ఛైర్మన్ గా సుబ్బురామ గుప్త, వైస్ చైర్మన్‌గా సురేంద్ర బాబు, సభ్యులుగా లీలా కుమార్, ధర్మయ్య, కొల్లూరు జయ, ఇందిర, మాతయ్య, కరుణాకర్, అంజూరు వెంకటేష్ బాబు, బాలసుబ్రమణ్యం, దామోదర్ రెడ్డిని నియమిస్తూ ఎమ్మెల్యే వారికి నియామక పత్రాలను అందజేశారు. ఆలయాభివృద్ధికి కృషి చేయాలని నూతన కమిటీకి సూచించారు.

వైసీపీ గెలుపునకు నాంది 'కోటి మిస్డ్ కాల్స్'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వైసీపీ ప్రారంభించిన 'మా నమ్మకం నువ్వే' జగన్ కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందనీ, రేపటి గెలుపునకు నాంది అని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మిస్డ్ కాల్స్ రావడం ఇందుకు నిదర్శనం అన్నారు. స్థానిక వైసిపి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చేసిన అభివృద్ధిపై గడపగడపకూ వెళ్లి సమీక్ష చేస్తున్న ఏకైక పార్టీ వైసీపీ అన్నారు. ఆ దమ్ము, ధైర్యం టిడిపికి లేవన్నారు. జగన్ పని అయిపోయిందంటూ చంద్రబాబు పదే పదే చెబుతున్నాడని, అయిపోయింది జగన్ పని కాదని.. చంద్రబాబు వయసు అని ఎద్దేవా చేశారు. నాలుగు రోడ్లు, రెండు భవనాలు కట్టేస్తే అభివృద్ధి కాదని, ప్రతి పేదోడు కడుపునిండా మూడు పూట్ల తిండి తింటేనే అభివద్ధి అని కితాబిచ్చారు. అది జగన్ ప్రభుత్వం చేసి చూపుతోందని కొనియాడారు. బాబు లోకేష్ ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా ప్రజలు జగన్ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. స్థానిక ప్రతిపక్ష నేత బొజ్జల సుధీర్ రెడ్డి తనకు సెల్ఫీల చాలెంజ్ విసురుతున్నాడని, ప్యాంటు వేసి చొక్కా తొడగనట్టు వాళ్ల నాన్న అభివృద్ధి ఉందంటూ హేళన చేశారు. జగన్ సంక్షేమ పథకాలన్నీ నేరుగా ప్రజల జేబుల్లోకి వెళ్తున్నాయనీ, ఆ పథకాలే రాబోయే ఎన్నికల్లో తనను, జగన్ ప్రభుత్వాన్ని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గుమ్మడి బాలకృష్ణయ్య, పసల సుమతి, పగడాల రాజు, రుషియేంద్రమణి, బాలాజీ ప్రసాద్ రెడ్డి, జయశ్యామ్, ఢిల్లీ బాబు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

అంబలపూడి భూములు దళితులకివ్వాలి

ప్రజాశక్తి-గూడూరు: బాలాయపల్లి మండలం పరిధిలోని అంబలపూడి గ్రామంలోని17 ఎకరాల్లోని అనాధీనం భూమిలో అదే గ్రామానికి చెందిన 11 మంది దళితులకు పంపిణీ చేయాలని సోమవారం ఆర్డీవో కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. దళితులు భూమిని చదును చేసుకోగా అదే గ్రామానికి చెందిన పెత్తందారులు దళితులపై తప్పుడు కేసులు పెట్టి, గుండాల పాణి అనే యువకుడిని పోలీసులచే కొట్టించారన్నారు. బాలయపల్లి, గూడూరు వ్యవసాయ కార్మిక సంఘం కమిటీలు కలిసి పరిశీలించి అప్పటి గూడూరు ఆర్డీవోకు వివరించినట్లు వాపోయారు. స్పందించిన ఆర్డీవో బాలాయపల్లి వీఆర్‌వోకు ఫోన్ చేసి వివరాలు కనుక్కున్నారు. సర్వే చేసి రెవెన్యూ భూములని తేలితే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గూడూరు డివిజన్ రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, జిల్లా ఆటో కార్మిక సంఘం నాయకులు బి.వి.రమణయ్య, గుండాల పాణి, బి.కవిత, పి. పద్మమ్మ, కె.వెంకటమ్మ, టి.మల్లీశ్వరి పాల్గొన్నారు.

చట్టాన్ని గౌరవించే పార్టీ.. టీడీపీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పోలీసులకు ఒకటో తేదీనే జీతాలు, డీఏలు ఇచ్చిందని.. రాష్ట్రానికి క్రమశిక్షణ నేర్పడంతో పాటు చట్టాన్ని గౌరవించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు పులివర్తి నాని స్పష్టం చేశారు. సోమవారం మంగళం పరిధిలోని మంగళం పంచాయతీలోని నారా చంద్రబాబు నాయుడు కాలనీలో 12వ రోజు మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ వ్యవహార శైలిని, గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ వ్యవహార శైలిపై కొందరు వైసీపీ నాయకులు, కార్యకర్తలు కూడా విరక్తి చెంది ఉన్నారన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇసుకను ఫ్రీగా ఇచ్చి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపితే నేడు వైసీపీ నాయకులకు ఇసుక ఒక ఆదాయ వనరుగా మాలచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వరయ్య, భాస్కర్ రెడ్డి, సురేష్ నాయుడు, తలారి చంద్ర, పట్టాభి, రాజశేఖర్, ధర్మారెడ్డి, మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

మూతపడిన పరిశ్రమను తెరిపించేదెప్పుడో..!

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు ఇవ్వాల్సిన బకాయిలన్నింటిని చెల్లించేలా చేస్తానని, మూతపడిన ఫ్యాక్టరీను తెరిపించి రైతులను ఆదుకుంటానని ఇచ్చిన హామీ ఏమైందని మంత్రి ఆర్.కె.రోజాకు నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ ఎదుట నిలిచి నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నింద్ర మండలం నేతమ్స్ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు సుమారు రు.36 కోట్లు బకాయిలు ఉంచి ఫ్యాక్టరీని 2020 లో మూత వేశారన్నారు. ఎమ్మెల్యేగా, ఏపీఐఐసీ ఛైర్మన్‌గా ఉన్నందున యాజమాన్యంతో మాట్లాడి రైతులకు చెల్లించాల్సిన బకాయిలన్నింటిని ఇప్పిస్తానని, ఫ్యాక్టరీను తెరిపిస్తానని హామీ ఇచ్చిన మంత్రి నాలుగేళ్లు అవుతున్నా ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. ఏపీఐఐసీ ఛైర్మన్‌గా, మంత్రిగా ఉండి నియోజకవర్గ రైతులకు ఏమి ప్రయోజనమని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్ మోసపు మాటలు, నగరిలో రోజా ఆటలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో రావిళ్ల మాధవ నాయుడు, చిత్తూరు పార్లమెంటరీ బీసీసెల్ అధ్యక్షులు షణ్ముగంరెడ్డి, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో వర్క్‌షాప్

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఆజాద్ కా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకొని బెస్ట్ అవుట్ ఆఫ్ ది వేస్ట్ పై వర్క్‌షాప్‌ను సోమవారం కావేరి అతిథిగృహంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రిసోర్సు పర్సన్ గా సోషల్ వర్క్ విభాగం డాక్టరు తవితా తులసి హాజరయ్యారు. కార్యక్రమంలో నిరుపయోగమైన గహోపకరణాలు, వ్యర్థ పదార్థాలతో ఉపయోగకరమైన వస్తు సామాగ్రి శిక్షణ జరిగింది. వర్క్‌షాప్ కన్వీనర్ ప్రొఫెసర్ టి. సుధా, విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.ఉషారాణి, కంప్యూటర్ సైన్స్ విభాగ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

నదిలో దూకిన ప్రేమజంట

కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పెళ్లి బంధంతో ఒక్కటి కాలేకపోయాం.. కనీసం చావులోనైనా ఒక్కటవ్వుదామని నదిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసిన ప్రేమ జంటను పోలీసులు ప్రాణాలతో కాపాడారు. వివరాల్లోకి పోతే..శ్రీకాళహస్తి మండలం చుక్కల నిడిగల్లు గ్రామానికి చెందిన వేణు(26), శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన బిందుశ్రీ(22) ప్రేమించుకున్నారు. వారి ప్రేమను పెద్దలు అంగీకరించకపోగా.. వేరు పెళ్లిళ్లు చేశారు. దీంతో మనస్థాపానికి గురైన వేణు, బిందుశ్రీ లు పెళ్లి బంధంతో కాకున్నా చావులో నైనా ఒక్కటవ్వుదామని భావించి ఆదివారం అర్ధరాత్రి జలవినాయకుడి గుడి సమీపంలోని స్వర్ణముఖి నదిలో దూకి ఆత్మహత్యాయత్నం చేశారు. స్థానికులు గమనించి 100కు డయల్ చేసి వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న హెడ్ కానిస్టేబుల్ రవి బందం రోప్ సాయంతో రెస్క్యూ చేసి ప్రేమ జంటను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. బురద, మురుగుతో నిండిన ఈ రెస్క్యూ లో కానిస్టేబుల్ కన్నయ్య తన ప్రాణాలకు తెగించి ప్రేమ జంటను కాపాడటం గమనార్హం. ప్రేమ జంటకు స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ రెస్క్యూ లో కానిస్టేబుల్ కన్నయ్య తో పాటు గిరిబాబు ,మునీంద్ర పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి బాలుడి మృతి

ప్రజాశక్తి -దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని నెలబల్లి గ్రామ సమీపంలో తెలుగు గంగ కాలువలో గిరిబాబు(17) అనే యువకుడు స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి ఆదివారం మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. తొట్టంబేడు మండలం చివరం గ్రామానికి చెందిన ఆ యువకుడు నెలబిల్ల గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చాడు. తెలుగు గంగ కాలువలో పోలీసులు సోమవారం ఉదయం గాలించి మృతదేహాన్ని బయటికి తీశారు. సీఐ సోమయ్య, ఎస్సై తిరుమలరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో పడి వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని పునబాక కండ్రిక గ్రామానికి చెందిన కన్నలి రమేష్(52) కాలనీ పక్కనే ఉన్న తెలుగు గంగ కాలువలో బట్టలు ఉతికేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడు. కాలువలో కొట్టుకెళ్లి ఆర్లపాడు గ్రామం వద్ద గేటు వాల్‌కు తగులుకున్నాడు. పోలీసులు సంఘటనా స్థలం చేరుకుని శవ పరీక్ష నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరి మృతి

ప్రజాశక్తి- చంద్రగిరి: చంద్రగిరి మండలం ఏ రంగంపేట వద్ద సోమవారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరి మృతి చెందగా.. మరొకరికి గాయాలయ్యాయి. 108 వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మోహన్ మృతి చెందగా మరో వ్యక్తి వేలాయుధం తీవ్రగాయాలతో బయటపడ్డాడు. పరిస్థితి విషమంగా ఉంది. చంద్రగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాము కాటుకు వ్యక్తి ...

ప్రజాశక్తి- తొట్టంబేడు: పాము కాటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని బోనుపల్లి పంచాయతీ కొండకింద ఎస్టీ కాలనీలో చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం మేరకు...స్థానిక కాలనీకి చెందిన సుబ్రమణ్యం(36) బోనుపల్లి లోని ఓ రైతు వద్ద వ్యవసాయ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం పొలం పనులకు వెళ్లగా పాము కాటు వేసింది. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

క్రీడాకారులకు సౌకర్యంగా ఏర్పాట్లు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: 2022- 23 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఏపి సిఎం కప్ టోర్నమెంట్‌ను 1మే 2023 నుంచి 5మే 2023 వరకు తిరుపతిలో పురుషులు, మహిళల కొరకు 14 విభాగాలలో నిర్వహిస్తున్నామని, ఏపీ సీఎం కప్ టోర్నమెంట్‌కు వచ్చే క్రీడాకారులకు వసతి, భోజన, రవాణా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్, ఛైర్మన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, తిరుపతి కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ఎస్వీ జూనియర్ కళాశాల, ఎస్‌వి ఆర్ట్స్ డిగ్రీ కళాశాల, ఎస్‌జిఎస్ డిగ్రీ కళాశాల, శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో కలెక్టర్ మాట్లాడారు. సిఎం కప్ టోర్నమెంట్‌కు 13 ఉమ్మడి జిల్లాల నుంచి పురుషులు 2685 మంది, మహిళలు 2314 మంది వెరసి మొత్తం 4999 మంది క్రీడాకారులు హాజరు అవుతారని, అందులో ప్రతిజిల్లా నుంచి 178 మహిళలు, 179 పురుషులు వెరసి మొత్తం 357 మంది ఉమ్మడి 13 జిల్లాల నుండి హాజరవుతారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి ఏర్పాటు ఉండాలని అన్నారు. అందుకొరకు సీఈవో సెట్విన్ సమన్వయం చేసుకుని సీఎం కప్ పోటీలకు వచ్చే వారికి సరైన వసతి సదుపాయాలు, తాగునీరు, బ్లాంకెట్స్, కార్పెట్లు, భోజన వసతి, రవాణా ప్రణాలికలు సిద్ధం కావాలని ఆదేశించారు. సమావేశంలో సిఈఓ సెట్విన్ మురళీకృష్ణారెడ్డి, చీఫ్ కోచ్ సయీద్ సాహెబ్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.